Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను


ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 170 | Thusday : 13.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :169 | శుక్రవారం 13 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4









# కూలిన విమానం..

- విమానంలో ఉన్న 241 మంది దుర్మరణం..!
- 229 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు మృతి
- 10 మంది విమాన సిబ్బంది మృతి
- 20 మంది మెడికల్ స్టూడెంట్స్ మృతి!
- ఎయిరిండియా ప్రమాదంలో మృత్యుంజయుడు
- ఒక ప్రయాణికుడు బతికే ఉన్నాడని ప్రకటించిన సీపీ
- 11ఏ సీటులో ఉన్న వ్యక్తి బతికాడంటున్న పోలీసులు
- ఆలస్యంగా గుర్తించిన పోలీసులు..
- రమేష్ విశ్వాస్ కుమార్‌గా గుర్తింపు

2



## ఎయిరిండియా నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా?


మెయింటెనెన్స్ లోపంతో ప్రమాదం జరిగిందనే అనుమానం



## కనిపించని 'ఉగ్ర'భయం..

- ఆమర్‌నాథ్ యాత్రకు దరఖాస్తుల వెల్లువ
- ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు
- ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన

# తొలి అడుగు ప్రజల్లో భరోసా



- కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తిపై సీఎం చంద్రబాబు ట్వీట్
- సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం
- ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి
- ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు
- "అనేక సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం.
- పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు. "అనేక సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం. ఏడాది కాలంలోనే పేదల సేవలో, పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో.. లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు ఇవ్వనున్నాం. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## సన్నబియ్యం ఎఫెక్ట్.. రేషన్ షాపుల్లో నో స్టాక్

- చక్కర్లు కొడుతున్న కార్డుదారులు
- సన్నబియ్యం కోసం ఎదురుచూపులు
- పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. 3 నెలల కోటాను ఒకేసారి ఇస్తుండడంతో వారం, పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు కొన్నిచోట్ల స్టాక్ లేకపోవడంతో ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల డీలర్లు - మిగతా3లో



## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు

- బాధ్యులను ఉపేక్షించేది లేదు
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు.



## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ప్రసంగించాలని పిలుపు
- ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది.
- భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్' అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది.
- భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన

- విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది
- తాను ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నా..





## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..

- ట్రంప్ చెప్పినా వెనక్కి తగ్గబోం: నెతన్యాహు
- ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం
- ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది
- ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు



## మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

- సరిగ్గా 50 ఏళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టు ఓ సంచలన తీర్పు ప్రకటించింది
- ఆ తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లోక్‌సభకు అనర్హురాలు అని తెల్చింది
- ఆ తీర్పు ప్రకారం.. శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ, ప్రతివాది నెంబర్ 1, లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించింది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇదే రోజు సరిగ్గా 50 ఏళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టు ఓ సంచలన తీర్పు ప్రకటించిందని.. ఆ తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లోక్‌సభకు అనర్హురాలు అని తెల్చిందన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి ఎన్నికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పక్కనపెట్టిన ఏకైక కేసు ఇదంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరి ఆ ట్వీట్ ఏంటంటే.? 'సరిగ్గా 50 సంవత్సరాల క్రితం, జూన్ 12, 1975న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు ప్రకటించింది. ఆ తీర్పు ప్రకారం.. శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ, ప్రతివాది నెంబర్ 1, లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించింది. తదనుగుణంగా - మిగతా3లో

## జర్నలిస్టుల హౌసింగ్‌పై త్వరలోనే కార్యాచరణ :చంద్రబాబు

### జర్నలిస్ట్ పిల్లల ఫీజు రాయితిపై మీ జిల్లా కలెక్టర్లను కలవండి : విద్యాశాఖ మంత్రి లోకేష్

### ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి లోకేష్‌ను కలసిన జర్నలిస్ట్ మిత్రులు



**విజయవాడ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్12:** జర్నలిస్టులకు సొంత ఇంటికలను సాకారం చేసెందుకు సిద్దంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి. శ్రీనివాస రావు, సినియర్ జర్నలిస్ట్ వల్లభనేని సురేష్‌లు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశ అనంతరం వారిని కలవడం జరిగింది. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరగా ఆయన సానుకూలంగా స్పందించి తమ దృష్టిలో ఉందని త్వరలో కార్యాచరణ చేపడతామన్నారు.అనంతరం విధ్యా శాఖ మంత్రి లోకేష్‌ను జర్నలిస్టుల పిల్లల ఫీజు 50% మినహాయింపు పై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడాలని సూచించారు. కలెక్టర్లతో మాట్లాడతనని అన్నారు. అక్కడే ఉన్న సమాచార కమీషనర్ హిమాన్ష్ శుక్ల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడటం జరిగింది. అనంతరం జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.


## అలీపు సంస్థ,కడ ఆధ్వర్యంలో కుప్పం ప్రాంత మహిళా పారిశ్రామిక వేత్తలకు ఇండస్ట్రియల్ ఎస్టేట్ సందర్శన



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కుప్పంలోని ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ఉద్దేశంతో అలీఫ్ సంస్థ యొక్క సహకా రంతో రెండు విడుదలగా100మందికిపారి శ్రామిక వేత్తలుగా తయారు. కావడానికి ట్రైనింగ్ నిర్వహించబడినది. ఈ ట్రైనింగ్ నందు అలిప్ సంస్థకు వారి పారిశ్రామిక వాడలో ఉన్న అనేక పరిశ్రమల సందర్శ నార్థం మరియు పరిశ్రమ స్థాపనకు అవసరమైన వివిధ రకాలసబ్సిడీలు బ్యాంకు గ్యారంటీలకు సంబంధించి ఎంపిక చేయ బడిన 35 మంది కుప్పంనియోజకవర్గ మహిళలందరికీ కూడా ఈ నెల13,14 రెండు రోజులు హైదరా బాదులోని ప్రగతి నగర్ నందుగల అలీఫ్ పారిశ్రామిక వాడ అలీఫ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు శిక్షణ తరగతులు నిర్వహించడానికి ముఖ్య మంత్రి వారి సహకారంతో ఏర్పాటుచేయ డమైనది దీనిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం డాక్టర్ సురేష్, నాలుగు మండలాల అధ్యక్షులు శుభాభినందనలు తెలియడం జరిగింది. కడపిడి వికాస్ మరమ్మత్ ఈ 35 మందికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## అచేతనం నుండి అభివృద్ధి వైపు పరుగులు

### బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:** శ్రీకాళహస్తి మానసిక స్థిరత్వంలేని జగన్ రెడ్డి అరాచక వ్యక్తిత్వానికి ప్రతీకగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన వ్యవస్థల విధ్వం సం కారణంగా అచేతనంగా ఉండిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది నుండి పరుగులు పెడుతోంది అని తెలుగు దేశంపార్టీ, బిసి విభాగం రాష్ట్రకార్యనిర్వా హక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించు కొని రహదారి వనాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో గురువారం తొట్టంబేడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుల ఆధ్వర్యంలో రోడ్డు వెంబడి చెట్లు నాటారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, జవాబుదారీతనం, సుపరిపాలనలతో కూడిన రాష్ట్రపునర్నిర్మాణం జరగాలని, ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన లో సంతృప్తికరంగా ఏడాది పూర్తి చేసుకు న్నదని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసంఆర్థిక సవాళ్లనుఅధి గమించి ఏడాది కాలంలోనే పేదల సేవలో - పెన్షన్లు, అన్న క్యాంటిన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చి, చంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. అని కొనియాడారు. మెగా డిఎస్సీతో టీచర్ ఉద్యోగాల భర్తీ, సుమారు మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత తమఇంటి దైవంగా పూజి స్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పథ కాలలో ముఖ్యమైనది తల్లికి వందనం అని, చెప్పినట్లుగానే ఈ పథకాన్ని విడుదల చేయడం ద్వారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబుకి ఎన్నికల హామీలను నెరవేర్చడంలో గల అంకితభావం ప్రజలుమరో సారి తెలుసుకున్నారని గుర్తు చేశారు.ప్రజారాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టడం, రైల్వే జోన్ సాధన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షించడం వంటి ఎన్నో ప్రజో పయోగ కార్యక్రమాలునిర్వహించిన చంద్ర బాబుకు రాబోయే రోజుల్లోమరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అవసరమైన ప్రజల ఆశీర్వాదం దక్కాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు అమర్నాథ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీమాల భాస్కర్,మణి, సంజాకుల మురళీకృష్ణ, శివ, చంద్రబాబు, కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, రవితేజ, మారయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం కృషి

## మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:** శ్రీకాళహస్తి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పని చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఎనలేనిదని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని రాత్రింబవళ్లు కష్టపడి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ను అభినందించాల్సిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు అర్ధరహిత విమర్శలతో ప్రజలు మరింత ఛీ కొట్టించుకునే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని జగన్ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎస్సివి నాయుడు కోరారు. అమరావతి మహిళలను అవమానపరిస్తే రాష్ట్రంలోని మహిళలందరినీ అవమానపరిచినట్లేనని అనేది వైసిపి నాయకులు గుర్తించుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆనందోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన బీజేపీ ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అక్షర క్రమంలోనే కాకుండా ఆర్థికంగాను, అభివృద్ధి పరంగాను అగ్రగామిగా తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మకు వందనం సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టడం హర్షనియమన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సులు పథకాన్ని అమలు చేయనున్నారని, ఈనెల 20వ తేదీన రైతులకు అన్నదాత సుఖీ భవ పథకాన్ని అమలు చేయను న్నారని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడి అమరావతి రాజధాని పునర్నిర్మాణం చేస్తున్నారని మరో 10 ఏళ్లకు అమరావతి రాజధాని ఆదాయ ం రాష్ట్రానికి ప్రధాన ఆదాయం వనరుగా మారుతుందని చంద్ర బాబు నాయుడు చేస్తున్న కృషి ఏమిటో మనకు భవిష్యత్తు తరానికి అర్థమవుతుందన్నారు. ఎంతో ముందు చూపుతో 20 47 విజన్ తో ముందుకు వెళ్తున్న చంద్రబాబు నాయుడు ను అభినందించాల్సిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు అర్థరహిత విమర్శలతో ప్రజల్లో మరింత చులకన అవుతున్నారనీ, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అమరావతి మహిళలు అవమానిస్తే రాష్ట్రంలోని మహిళలను అవమానించినట్లేనని బాధ్యతయుతమైన ప్రజాప్రతినిధులుగా స్త్రీలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు ముఖ్యమంత్రి యువనాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అటు పార్టీ ఇటు ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం అయి ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ముందుకు పోతుందని ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్ కుమార్, ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, ఈర్ల కిషోర్, భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, హరి నాయుడు, ఢిల్లీ ప్రతాప్ సుదర్శన్ నాయుడు గోగినేని సురేష్ నాయుడు, చందు తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి పాఠశాలలో విలీనం చేయొద్దని విద్యార్థులు తల్లిదండ్రులతో నిరసన





**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 12:** తమ పాఠశాలను పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలోకి విలీనంచేయొద్దంటూ విద్యార్థులువారి తల్లిదండ్రులునిరసన వ్యక్తంచేశారు. మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్నేపల్లిలో గల ప్రాథమిక పాఠశాల 1962 నుంచికొనసాగుతోంది, ప్రాథమిక విధులు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మోడల్ స్కూల్‌లను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో మేకల చిన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో గల మూడు నాలుగు ఐదు తరగతులను కిలోమీటర్ల దూరంలోని పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో విలను చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే అన్ని సౌకర్యాలు ఉన్న మేకలచిన్నేపల్లి ప్రాథ మిక పాఠశాలను పందిళ్ళపల్లి పాఠశాలలోకి విలీనం చేస్తున్నా రంటూ విద్యార్థులువారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు, మేకల చిన్న పల్లెలో ఉన్నత పాఠశాల ఉందని అశాస్త్రీయంగా విలీనం చేయడం తగదని విద్యార్థుల తల్లిదండ్రులుకోరారు. అంతేకాకుండా పందిళ్ళపల్లికి మేకల చిన్నయ్యపల్లి మధ్య చెరువు ఉందని వర్షాలు కురిస్తే చెరువు మరవ ఉధృతంగా ప్రవహిస్తుందని, ఆ రెండు నెలలు పిల్లలను అటువైపు పంపలే మని వారు అంటున్నారు. వీటితోపాటు తోటకూరపల్లి తామరాకుల వడు వంటి గ్రామాలకు, పదేళ్లపల్లిదూరంగా ఉంటుందని పిల్లలు వెళ్లలేకపోతారని వారన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లోనే తమ పిల్లలు చదువుతారని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈఓ కేశవ రెడ్డిని వివరణ కోరగా మోడల్ స్కూల్ ఏర్పాటు అయితే విద్యార్థులు చక్కగా చదువుకునే అవకాశం ఉందని మోడల్ స్కూల్లో ఐదు మంది ఉపాధ్యాయులు పనిచేస్తారన్నారు. పాఠశాలవిలీనంలో అశాస్త్రీయం లేదని విషయాన్ని ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## సత్యవేడు గంగమ్మను దర్శించుకున్న శ్రీసిటీ ఎండీ



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:** సత్యవేడు గంగ జాతర సందర్భంగా గురువారం మధ్యాహ్నం శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి గంగమ్మ దేవతను దర్శించుకున్నారు. జాతర నిర్వాహకులు అడ్వకేట్ గోపీనాథ్ ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. దర్శనానంతరం రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, సత్యవేడు సుభిక్షత కోసం కులమ తాలకు అతీతంగా ఏటా ఘనంగా నిర్వహించే జాతరలో గంగమ్మను దర్శించుకోవడం సంతో షంగా ఉందన్నారు.

## అంగనవాడికేంద్రం నుండి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 12:**



అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం ఎర్రంరెడ్డి గుట్ట అంగనవాడి కేంద్రంలో సామూ హిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య పీలేరు అతిధిగా మండల సూపర్వైజర్ స్వరూప హాజరయ్యారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమం వలన అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ శాతాన్ని పెంచడమే కాకుండా పిల్లల్లో ఉన్న నైపుణ్యతను పెంపొందించడానికి, పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా అంగన్వాడీ కేంద్రంలోనే ప్రీ ప్రైమరీ విద్యాభ్యాసం నేర్చుకునే విధంగా అంగన్వాడీ కార్యకర్తలకుతగు శిక్షణలో ఇచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయ డానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు చిన్నమ్మ, కళావతి, లక్ష్మిదేవి, శాంతా, గౌస్నిసా, స్వర్ణ, సాహితీ, అఖిల, లీల తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం ఏడాది సందర్భంగా

## పీలేరులో అంబరాన్ని అంటిన సంబరాలు.



**పీలేరు, చిత్తూర్ ఎక్ ప్రెస్, జూన్ 12:** అన్నమయ్యజిల్లా పీలేరురాష్ట్రంలో కూటమిప్రభుత్వం సుపరిపాలనఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి సర్కార్ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో ఇప్పటికే పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపంపథకం 2 అమలుచేశారని, మరో కీలకమైన తల్లికివందనం పథకానికి శ్రీకారం చుట్టారని, ఒకటవ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్‌లో చేరే విద్యార్థులకు కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకంకోసం అడ్మిషన్లు పూర్తిడేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లులఖాతాల్లోకి నిధులు జమచేయను న్నట్లు తెలిపారు.దాదాపు 67లక్షల27 వేల164 మంది విద్యార్థులకు తల్లికి వందనంపథకం వర్తిస్తుందని ప్రతివిద్యార్థి తల్లుల ఖాతాల్లోకి 15వేల రూపాయలు జమ కానుందని 8745 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.

## సుపరిపాలనకు ఏడాది వెదురుకుప్పంలో కూటమి నాయకులు సంబరాలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్12:** వెదురుకుప్పం మండలంలో కూటమి నాయకులు భారీ కేక్కటింగ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుపరిపాలన సంవత్సరంపూర్తి చేసుకున్న సందర్భంగా వెదురుకుప్పంమండల కేంద్రంలో సూపరి పాలన సక్సెస్ పై కుటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి తెలుగుయువత అధ్యక్షులు కిషన్ చందు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు ప్రజల్లో భరోసా

-మొదటిపేజీ తరువాయి



ఏడాది పాలనను పూర్తి చేసుకుందన్నారు. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తొలి అడుగు ప్రజల్లో భరోసాను కలిగించిందని.. మలి అడుగు కూడా విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ సీఎం పోస్ట్ చేశారు.

### చంద్రబాబు ట్వీట్ ఇదే..

'సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతి రోజూ పని చేస్తున్నాం. అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే పేదల సేవలో, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు.. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతీ ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టాం. రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాం. మీ ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఏడాది పాలనను విజయవంతం చేయడానికి సహకరించిన, పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించింది... మలి అడుగు మరింత సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

### చెయ్యాల్సింది ఎంతో ఉంది: లోకేష్

అలాగే మంత్రి నారా లోకేష్ కూడా ప్రజా పాలనకు నేటితో ఏడాది పూర్తి సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజా పాలన ప్రారంభమై నేటికి ఏడాది పూర్తైందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పడిందన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం మొదలైందని తెలిపారు. ఇచ్చిన ప్రతీ హామీ ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి బాట పట్టిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చెయ్యలేని ఎన్నో పనులు ఏడాదిలోనే పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. అన్ని పనులు ఏడాదిలోనే పూర్తి చేశామని కాలర్ ఎగరేయడం లేదని.. చెయ్యాల్సింది ఎంతో ఉందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం ప్రతినిత్యం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ప్రజాసేవలో నిమగ్నమవుతామని.. సుపరిపాలనకు సహకరించిన ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# గల్లీలో గలీజ్ దందాలు.. ఢిల్లీలో గులాంగిరి




**హైదరాబాద్ :** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజామాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీడీపీ ఎంపీలు వేల కోట్లు నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వేల కోట్లు, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

# అందుబాటులోకి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేగంగా విస్తరించే నగరాల్లో దేశంలో ఒకటి. ఎవరు పాలకులున్నప్పటికీ హైదరాబాద్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు. 1990వ దశకం నుంచి వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం కూడా విపరీతంగా పెరిగింది. జనాభా కూడా అదే సమయంలో అంచనాలకు మించి దాటేసింది. హైదరాబాద్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలికవసతులు కల్పించాలంటే అధికార పార్టీలకు పెద్ద టాస్క్ అని చెప్పాలి. అన్నింటికీ అనుకూలమైన నగరంతో పాటు కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువగా ఉండటంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలకు చిరునామాగా మారడంతో హైదరాబాద్ కు రోజురోజుకూ జనం తాకిడి పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద పెద్ద అపార్ట్ మెంట్లు కూడా వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ప్రధాన ఆదాయంగా వేలాది మందికి మారింది. ఇక్కడ గజం ధర ఇరవై లక్షలకు పైమాటే వీటిపైనే ఎక్కువ ఫోకస్... అయితే గత కొద్ది రోజుల నుంచి హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డబుల్ బెడ్ రూంఇళ్లకు డిమాండ్ పెరిగింది. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన బిల్డర్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూం ఇళ్లు చదరపు అడుగులను అనుసరించి ధరలు పలుకుతున్నాయి. ఏరియాను బట్టి ముప్ఫయి నుంచి ప్రారంభమై అరవై లక్షల రూపాయల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. అంటే ఒకరకంగా చూసుకుంటే చౌక ధరలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. 2023 సంవత్సరం వరకూ డబుల్ బెడ్ రూం ఇళ్లకంటే ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు గిరాకీ ఉండేది. కానీ ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లకు డిమాండ్ పెరిగిందని రియల్టర్లు చెబుతున్నారు. . ప్రాజెక్టులు పూర్తయినా డబుల్ బెడ్ రూం ఇళ్లు మిగిలి పోవడం లేదని బిల్డర్లు చెబుతున్నారు. ట్రిపుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేయాలంటే కనీసం ఎనభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలకుపైగానే వెచ్చించి రావాల్సి ఉండటంతో నివాసం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రాధాన్యత పెరిగింది. ఎక్కువ మంది ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళుతున్నారని బిల్డర్లు కూడా అటు వైపు మొగ్గు చూపడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లు సరసమైన ధరలకు లభిస్తున్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎక్కువగా జరుగుతుండటంతో వాటి ధరలను కూడా తగ్గించేందుకు బిల్డర్లు సిద్ధపడుతున్నారు. కనీసం తాము పెట్టిన పెట్టుబడి పైన ఐదు నుంచి పది శాతం లాభం ఉండేలా చూసుకుని విక్రయిస్తున్నారు వాటికే డిమాండ్ అట చదరపు అడుగు లెక్కన... డబుల్ బెడ్ రూం ఇళ్లు 800 చదరపు అడుగుల నుంచి పదిహేను వందల చదరపు అడుగుల వరకూ ఉంటున్నాయి. చదరపు అడుగుకు ఇంత మొత్తం చొప్పున ప్రాంతాన్ని బట్టి బిల్డర్లు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా కొంపల్లి, మేడ్చల్ ప్రాంతంలో ఎక్కువగా ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. కొంపల్లి ప్రాంతానికి మెట్రో రైలు కూడా వస్తుందని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది సిద్ధపడుతున్నారు. మరో వైపు హయత్ నగర్ వైపు కూడా ఇలాంటి ఇళ్ల సంఖ్య ఎక్కువగా ఉంది. బోడుప్పల్ ప్రాంతంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ స్తబ్దుగా ఉండటంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను కొనుగోళ్లపై భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. దీంతో వీటికి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో గిరాకీ పెరిగింది.

## సన్నబియ్యం ఎఫెక్ట్.. రేషన్ షాపుల్లో నో స్టాక్

-మొదటిపేజీ తరువాయి

మూసి ఉంచారు. హైదరాబాద్ జిల్లాతో పాటు మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో నగర శివారు ప్రాంతాల్లోనూ పలు చోట్ల రేషన్ షాపుల్లో స్టాక్ లేకపోవడంతో మూసి ఉంచారని స్థానికులు వాపోతున్నారు. పోర్టబిలిటీ ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులకు వెళ్లినా అక్కడ సైతం స్టాక్ లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. స్టాక్ ఉన్నప్పుడు రద్దీగా ఉందని తిరిగొచ్చి, రెండు రోజుల తర్వాత వెళ్తే స్టాక్ లేదని చెబుతున్నారని వాపోతున్నారు.

### సన్న బియ్యానికి పెరిగిన డిమాండ్

ప్రభుత్వం గత ఏప్రిల్ నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులందరూ షాపులకు క్యూ కట్టారు. దీనికి తోడు జూన్ నెలలోనే ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తుండడంతో సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న రేషన్ షాపులకు సరిపడా స్టాక్ చేరవేయాలంటే 2-3 రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు కొన్ని షాపుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని పౌరసరఫరాల శాఖ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ 15వ తేదీ వరకు ఉండగా, జూన్ నెలలో మాత్రం 30వ తేదీ వరకు ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. గోదాంల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని చేరవేయాలంటే కొంత సమయం పడుతుందని పేర్కొంది. రేషన్ డీలర్లు, ఆయా సర్కిల్ ఏఎస్ఓలు ఇచ్చే సమాచారం మేరకు వెంటనే స్టాక్‌ను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం అందింది. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025లో ప్రసంగించేందుకు రావాలని ఆహ్వానించారు. ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది. ' భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్' అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది. భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో తన విలువైన అభిప్రాయాలను తెలియజేసేందుకు రావాలని కేటీఆర్‌కు ఫోరమ్ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్ సిద్ధార్థ్ సెథీ ఆహ్వాన లేఖ పంపించారు. "భారతదేశ అభివృద్ధికి మీరు చూపించిన మార్గదర్శకత, టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడుల వృద్ధికి మీరు తీసుకున్న చర్యలు అంతర్జాతీయ వేదికపై యువతకు ప్రేరణ కలిగిస్తాయి" అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే ప్రధాన అంశంపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అభివృద్ధి దిశగా అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై ఆయన ప్రసంగించనున్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

ఆమెను ఆరు సంవత్సరాల పాటు అనర్హురాలిగా తేల్చింది. స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి ఎన్నికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పక్కనపెట్టిన ఏకైక కేసు ఇది. కోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీలో ఫాసిస్ట్, నియంతృత్వ ప్రేరణలు మరింతగా పెరగడానికి దారితీసింది. దీని ఫలితంగా రెండు వారాల తర్వాత అత్యవసర పరిస్థితి విధించబడింది. అప్పటి నుంచి భారతదేశం ముందుకు సాగి తన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంది. అయితే, అధికారంలో ఉన్నవారు గతంలో చేసిన పాపాలను గుర్తుంచుకోవాలి. తద్వారా అత్యవసర పరిస్థితిని అమలు చేసిన వారిని వారి పనులకు జవాబుదారీగా ఉంచాలి' అని కిషన్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## విజయ్ మాల్యా లెక్క సంగతేంటీ



**హైదరాబాద్ :** భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు.విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ.భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను ఈడీ, సీబీఐ, బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి.ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎఖఒ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో వి750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి వి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి.28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో వి2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ప్లాట్లలో ఆస్తులు.

బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్.

ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా

బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్

అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం

అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్

ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

## వైయస్ షర్మిల రెడ్డి సభను జయప్రదం చేయండి
### తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 12:**

శ్రీకాళహస్తి వైయస్ షర్మిలరెడ్డి సభను జయప్రదం చేయండి. తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు జూన్ 13వ తేదీ శుక్రవారం నాడు స్థానిక ఆర్.జి.ఆర్ కల్యాణ మండపం నందు జరుగు జిల్లా స్థాయి సమావేశమునకు ముఖ్యఅతిథిగా వైఎస్ షర్మిల రెడ్డి విచ్చేసి పార్టీనీ సంస్థాగతంగా అభివృద్ధి చేయుటకై, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బాల గురవంబాబు, శ్రీకాళహస్తి నియోజక వర్గం సమన్వయ కర్త తలపా దామోదరం రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురుమూర్తి, శబరిరాజన్ రెడ్డి, దేవదానం, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, యువత అధ్యక్షులు నవీన్, ఆంటోనీ, అరుణ్, మహేష్, చందు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కూటమి విజయోత్సవ సంబరాలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 12:**

రాష్ట్రములో మన చంద్రన్న ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒకసంవత్సరం పూర్తి చేసుకున్న నేపద్యంలో మన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రభుత్వ విప్, డాక్టర్ వి.ఎం. థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం కూడలిలో కూటమి ప్రభుత్వ సుపరిపాలన విజయోత్సవ వేడుకలు వెదురుకుప్పం కూటమి ప్రభుత్వ సభ్యుల సమక్షంలో బాణా సంచా పేల్చి కేక కట్ చేసి స్వీట్స్ పంచి వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి,మండలపార్టీ ప్రధానకార్యదర్శి ఎన్ నరసింహయాదవ్, నియోజక వర్గ యువత అధ్యక్షులు గురుషాల కిషన్ చంద్, జిల్లా వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమణా రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు, నాయకులు జయరామి రెడ్డి, నాయకులు మోహన్ యాదవ్, ఏ.ఎం.సి డైరెక్టర్ ధర్మా రెడ్డి, నాయకులు హేమశేఖర్ రెడ్డి నాయ కులు భాస్కర్ రెడ్డి, నాయకులు హేమశేఖర్ రెడ్డి, ఎస్.సి నాయకులు వెంకటేష్, నాయకులు చింతలగుంట కుమార్, నాయకులు భాస్కర్ యాదవ్, నాయకులు మురళి, నాయకులు సుధాకర్ రెడ్డి, నాయకులు మురళి రెడ్డి, నాయకులు మల్లికార్జునయాదవ్ మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నంను కలసిన వడ్డెర యువనాయకుడు డాక్టర్.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:**

చిత్తూరు జిల్లా వీకోట మండలం గాండ్లపల్లి గ్రామానికి చెందిన ఎండిహెచ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎండి హెచ్ పవన్ కళ్యాణ్ గురువారం రోజు ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు, రిటైర్డ్ డి.ఐ.జి చంద్రగిరి ఏసురత్నంను గురువారం రోజున గుంటూరులోని వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా వడ్డెర యువనాయకుడు డాక్టర్. యం.డి.హెచ్. పవన్‌కళ్యాణ్. కార్యక్రమలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల వడ్డెర కులస్తుల అభివృద్ధిని ఉద్దేశించి వెనుకబడిన వడ్డెర జాతిని యస్.టి జాబితాలో చేర్చేందుకు శాసనమండలిలో వడ్డెర గొంతుకను విప్పాలని అదేవిధంగా వడ్డెర జాతికి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా న్యాయం జరిగేందుకు కృషి చేయాలని విన్నవించారు. యం. యల్.సి స్పందిస్తూ ఒక వడ్డెర కులస్తుడుగా తాను కూడ అన్ని విధాలుగా వడ్డెర జాతికిన్యాయం చేసేం దుకు ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేస్తూ రాబోవు అసెంబ్లీ సమావేశాలలో తప్ప కుండా వడ్డెర జాతి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వడ్డెర గొంతుకను విప్పుతానని తెలియ జేశారు.

## డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:**



శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రులఅన్నపూర్ణ డొక్కాసీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం 47 వవారం శ్రీకాళ హస్తి పట్టణం పెళ్లి మండపంవద్ద అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, నితీష్ కుమార్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, రిటైర్డ్ యం.ఆర్.ఓచంద్రశేఖర్ రావు, రవి కుమార్ రెడ్డి, జ్యోతీ రామ్, దుమ్ము రాయల్, దినేష్, పుష్ప, ఉదయ్, సురేష్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి ఏడాది పై చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 12:**



ప్రజా సంక్షేమ సుపరిపాలనకు యాడాదిపై చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు సాఫ్ట్వేర్ బాలు వన్నె కుల నాయకులు విజయ్ కుమార్ జిల్లా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనకు ఏడాది పై
## ఎస్ ఆర్ పురంలో సక్సెస్ సంబరాలు
### ఎస్ఆర్ పురం మండలంలో తెలుగుదేశం నాయకులు భారీ కేక్ కటింగ్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది సుపరిపాలన సందర్భంగా ఎస్ఆర్‌పురం మండలంలో సూపరిపాలన సక్సెస్ పై మండలపార్టీ అధ్యక్షుడు గంధ మనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపిసీనియర్ నాయకుడు బోడపాటి లోకనాథ్ నాయుడు పాల్గొన్నారు అనంతరం భారీ కేక్‌కట్ చేసి టపాకాయలు పేల్చిసంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపరి పాలన సక్సెస్‌గా నడి పిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజినరీ నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధమనేని రాజ శేఖర్ నాయుడు మాజీ మండల అధ్యక్షు డు భాస్కర్ నాయుడు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు మాజీ మండల అధ్య క్షుడు రుద్రప్ప నాయుడు, టిడిపి యువ నాయకుడు పైనేనీ మురళి, సాఫ్ట్వేర్ బాలు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు గంధమనేని నరేష్, మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పైనేని ధనంజయ నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం పుల్లూరుబాబు పుల్లూరు దాము, జలంధర్ నాయుడు కేఎం రవి, ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్, లోకనాదం దశరాజు నోమేష్ రెడ్డి రమేష్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ఆనంద్ రెడ్డి మహేష్, సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సహచట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
### చిత్తూరు పార్లమెంటు సభ్యుని కలిసిన ఎఫ్ ఆర్టీఐ టీమ్
### ఎఫ్ ఆర్టీఐ సభ్యులను ప్రశంసించిన చిత్తూరు ఎంపీ

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:**



సమాచార హక్కుచట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో జాతీయ అధ్యక్షులు ప్రత్తి పాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐటీమ్ చిత్తూరుఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎఫ్ ఆర్టీఐ సమాచారహక్కు చట్టం పై రూపొందించిన బేర్ ఆక్ట్‌ను చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఆవిష్కరించారు. ఎఫ్ ఆర్టీఐ నీతి నిజాయితీగా ప్రజలకోసం స్వచ్ఛందంగా చేస్తున్న కార్యక్రమాలను ప్రత్తిపాటి చంద్రమోహన్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ఎఫ్ ఆర్టీఐ సభ్యులసేవలను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతిని అరి కట్టేందుకు, పేద ప్రజలసమస్యల పరిష్కారానికి ఆర్టీఐ దోహదపడుతుందని అన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సమాచార హక్కు చట్టం ఏర్పడిందనిగుర్తు చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ దీని అమలు దేశంలోని ఏపిలో ఐదో స్థానంలో ఉందని తెలిపారు. చిత్తూరు ఎంపీనీ కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి పాటిబండ్ల శేఖర్ బాబు, బేతాళం నరసరాజు, మాజీ ఎంపీటీసీ వై. గోపి తదితరులు ఉన్నారు.

## బిగ్ భాస్కట్ కలెక్షన్ సెంటర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్12:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదలు పెట్టినటువంటి ప్రకృతి వ్యవసాయం పద్ధతులు ఆచరిస్తున్నటువంటి రైతుల పంటలను గురువారం రోజు శాంతిపురం మండలం గుండుశెట్టిపల్లి గ్రామం దగ్గర బిగ్ భాస్కట్ కలెక్షన్ సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది .ఈ సెంటర్ ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున రైతుల పంటలు కూరగాయలు ఆకుకూరలు పండ్లు, ఇతర అన్ని ఆహార ఉత్పత్తులును రైతులు నుంచి సేకరించి మార్కెటింగ్ రేటు మీద 10% అధిక ధరతో కోనుగులు చేయటం జరుగుతుంది.

## థాంక్యూ సీఎం సార్
### తల్లికి వందనం అమలుపై మంత్రి సవిత ధన్యవాదాలు
### మంత్రి లోకేశ్ కూ ధన్యవాదాలు తెలిపిన మంత్రి

**అమరావతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:**



సూపర్ సిక్స్ పథకాల్లో కీలకమైన తల్లికి వందనం పథకం అమలుచేయడంపై సీఎం చంద్ర బాబుకు, మంత్రి నారా లోకేశ్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కృతజ్ఞతలు తెలియజేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును, మంత్రి నారా లోకేశ్‌ను మంత్రి సవిత గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి ఎస్.సవిత శుభాకాంక్షలు తెలియజేశారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏడాది కాలంలోనే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో కీలకమైన తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం పైనా సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత కృతజ్ఞతలు తెలియజేశారు.



## వ్యవసాయ ఏవోగా షణ్ముగం

**బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 12:**

బుచ్చినాయుడు కండ్రిగమండల వ్యవసాయ అధికారిగా. సాధారణబదిలీపై వచ్చిన కె. షణ్ముగం వ్యవసాయఅధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ఇది వరకు ఏర్పేడు మండలంలో వ్యవసాయ అధికారిగా ఉన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఏఎకి స్టాఫ్ సత్కరించి, గణంగా స్వాగతం పలికారు.

## పలమనేరులో ఘనంగా కూటమి నేతల సంభరాలు
### ఏడాది పాలనపై నాయకుల హర్షం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్12:**

పలమనేరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కూటమినేతలు గురువారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఓటమిప్రభుత్వం ఏర్పాటైఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని వారు కేకును కట్ చేసిసంబరాలు చేసుకున్నారు. అవినీతి, అరాచక పాలననుఅంత మొందించి ఆంధ్రరాష్ట్రం కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి వైపుపరుగులు పెడుతోందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరియు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధిలోనూ రాష్ట్రం ముందు కెళుతున్నదన్నారు. ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కు తుందని కొనియాడుతూ నినాదాలు చేశారు.ఈ సంబరాలలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,సుబ్రహ్మణ్యం గౌడ్, పలమనేరు టౌన్, రూరల్, గంగవరం, పెద్ద పంజాణి మండలాల పార్టీ అధ్యక్షులు కుట్టీ, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్‌లతో పాటు నాయకులు గిరి, నాగరాజు, ఖాజా, ప్రతాప్, అమర నాథ రెడ్డి, రూపేష్, కిరణ్, సుధాకర్లతో పాటు జనసేన నాయకులు దిలీప్, హరీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య ధోరణిలో పలమనేరులోని పెంగరగుంట సచివాలయ సిబ్బంది.



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్12:**

చిత్తూరు జిల్లా పలమనేర్ రూరల్ మండలంలోని పెంగరగుంట గ్రామపంచాయతీలో 10.15 నిమిషాలు కావస్తున్న, సచివాలయ సిబ్బంది విధులకు హాజరు కావడం లేదు. ఆఫీస్ ఓపెన్ చేయడం లేదు. ఎందుకు ఇంత నిర్లక్ష్య ధోరణి. ప్రభుత్వం నుంచి ఉద్యోగులు జీతాలు తీసుకో వడం లేదా ?. సంబంధించిన అధికారులు ఏం చేస్తున్నారు. మరీ ఇంత నిర్లక్ష్యమా? వీఆర్వో మరియు పంచాయతీ సెక్రటరీ విధుల్లో ఉన్నారా లేరా?

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్12:**

శ్రీకాళహస్తి వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖలఅధికారుల సలహాలు సూచనల మేరకు సాగుచేయటం ద్వారా అనవ సర సాగు ఖర్చును తగ్గించుకొని మంచి ఆదాయం పొందవచ్చని శ్రీకాళహస్తి శాస నసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అన్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి వారు భారత వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషిసంకల్ప అభియాన్‌లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు, అక్కుర్తి, కాపుగున్నేరి గ్రామాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతుల చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఊరందూరులో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వసంక్షేమ పథకాలు గురించి అవగా హన కలిగిఉండి ఆయాపథకాలను వినియోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా సాగులో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి అధిక సాగుఖర్చును తగ్గించుకోవాలని తెలుపుతూ, మండలంలోని రైతుల అవసరాలను శాస్త్రవేత్తల దృష్టికి తెలియచేశారు.తరువాత ప్రభుత్వంవారు రాయితీ మీద అందిస్తున్న యూరియాను రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పండించే పంటలలో నూతనరకాలు, చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, సాగు ఖర్చు తగ్గించే భూసారపరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా వరి విత్తే విధానం, పచ్చిరొట్ట పంటలసాగు, వ్యవసాయడ్రోన్లు, జీవన ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పాడి పశువుల పోషణ, సమగ్రవ్యవసాయ విధానం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ శాఖ నుండి అందిస్తున్న వివిధ సేవలు, వ్యవసాయ, అనుబంధరంగాలో మొబైల్ ఆప్‌ల ప్రాముఖ్యత, వినియోగం, పాడిపశువులు, గొర్రెలు, కోళ్ళ పెంపకంలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మొదలైన అంశాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధనామండలి శాస్త్రవేత్త డా.సుమంతా కుందూ, వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయ వ్యవసాయాధి కారి సూర్య ప్రకాష్ రెడ్డి, కే.వి.కే విస్తరణ శాస్త్రవేత్త రాము కుమార్, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143